# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 27 ఫిబ్రవరి 2024


## కాంగ్రెస్‌తోనే విభజన హామీలు సాధ్యం

### ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర విభజన హామీలు సాధ్యపడుతుందని ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లె నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అనంతపురం శంఖారావంకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకహోదా, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, స్టీల్‌ప్లాంటు, రైల్వేజోన్, మెట్రోరైలు, విభజన చట్టంలోని అంశాల అమలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, అపరిష్కృత సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నెరవేరుతాయన్నారు. అందుకు యువత, రైతులు, కర్షకులు, విద్యార్థులు, మైనార్టిలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, తదితరులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నా రన్నారు. బీజేపీ ప్రాపకం కోసం ప్రాకులాడుతోందన్నారు. వైకాపా, టీడీపీ, జనసేనలను ప్రజలు విశ్వసించరన్నారు. వామపక్షాలతో కలిసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో సమన్వయ కమిటి సభ్యుడు ధ్రువకుమార్‌రెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ, రాజా, ఉత్తన్న, అమర్ నాథ్‌రెడ్డి, బద్రి, ఆరుశేర్ల సుబ్బరాయుడు, బాలం సుబ్బరాయుడు, రవి, పీర్‌బాషా, వినయ్, రాజా, శివ, మాస్ పాల్గొన్నారు.

## రాజంపేట, రైల్వేకోడూరు నేతలతో చంద్రబాబు భేటీ

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల నేతలతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రెండు రోజులుగా ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై బాబు చర్చలు జరుపుతున్నారు. ఇటీవలే వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన ముక్కా రూపానందరెడ్డితో ఆదివారం మాట్లాడారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపికపైనా చర్చించినట్లు తెలిసింది. అనంతరం రైల్వేకోడూరు అసెంబ్లీ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాథనాయుడుతో సోమవారం చర్చలు జరిపారు. రాజంపేటలో సన్నిహిత సంబంధాలు ఉన్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడుతోనూ చంద్రబాబు మాట్లాడినట్లు సమచారం. ముగ్గురు నేతల మనసులో ఏముం దో, వారి మధ్య సఖ్యత ఎలా ఉందో చంద్రబాబు తెలుసుకున్నట్లు తెలిసింది. రైల్వేకోడూరు సీటు జనసేన కు కేటాయించే విషయం చర్చించినట్లు సమాచారం. ఓ ఐఎఎస్ అధికారి రైల్వేకోడూరు టికెట్ ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ముగ్గురు నేతలు అభ్యర్థి విషయంలో ఏకాభి ప్రాయా నికి రావాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మరోవైపు రైల్వేకోడూరు ఇన్‌చార్జి వ్యవ హారంపైనా చంద్రబాబు చర్చించినట్లు తెలిసింది. రైల్వేకోడూరులో ఇన్‌చార్జిని మారుస్తారనే ప్రచారం జరుగు తున్న నేపథ్యంలో ముగ్గురు నేతలు బాబును కలవడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. ముఖ్య నేతలతో చర్చల తర్వాత అభ్యర్థి ఎంపిక విషయమై అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చే అకాశం ఉందని తెలిసింది.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

### మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు



**రాయచోటి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :**

రామాపుం మండలం ఐరిస్ గ్రాండ్ హోటల్ సమీపంలో నిలబడి ఉన్న లారీ ని వెనువైపు నుంచి స్కూటర్ ఢీకొని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం సరస్వతిపల్లెకు చెందిన కృష్ణబాబు, తన చిన్నమ్మ గంగాభవాని కూతురు వినితా లు కలిసి రాయచోటికి స్కూటరుపై వస్తుండగా ఐరిస్ గ్రాండ్ హోటల్ సమీపంలో లారీని ఢీకొట్టి కృష్ణబాబు అక్కడిక్కడే మృది చెందాడు. గంగాభవాని, వినితాలను రాయ తచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై రామాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రమాదం దురదృష్టకరం : ఎమ్మెల్యే**

రామాపురం మండలం సరస్వతిపల్లెకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మృతుల పోస్టుమార్టం చేసి వారి కుటుంబాలకు అందించాలని డాక్టర్లను ఆదేశించారు. అనంతరం మృతదేహాలను టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు ప్రసాద్‌బాబు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# పల్స్ పోలియో విజయవంతం చేద్దాం

### - జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**రాయచోటి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నమయ్య జిల్లా సంయుక్త పాలనాధికారి ఫర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు. మార్చి నెల 3వ తేదీ ఆదివారం రోజు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం సోమవారం జిల్లా సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ, అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లందరికీ ఆదివారం 3.3.2024వ తేదీన నిర్ధేశించిన ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్‌లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమంలో పాల్గొను సిబ్బంది 4961 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మన అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మొత్తం 5 సంవత్సరాలలోపు పిల్లలు 19,39,946 మందిని నమోదు చేసి వారందరికీ పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1602 పోలియో చుక్కల కేంద్రాలు, 207 రూట్‌లను ఏర్పాటు చేశామని, బస్టాండు, రైల్వేస్టేషన్‌లలో 45 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అనగా ఇటుక బట్టీల దగ్గర, భవనాల నిర్మాణం జరిగే చోట, మురికివాడల్లో నివసించే చోట, ప్లైఓవర్‌ల కింద నివసించే చోట, రహదారి పనులు జరిగే చోట, సంచార జాతుల వారు, చేపలు పట్టు వారు, సంతలలో, వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకునే చోట, రాళ్లు, బండలు కొట్టే చోట, నివాసం ఉండే ప్రాంతాలను 181 గుర్తించామని, ఇక్కడ నివాసం ఉండే వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక బృందాలను గుర్తించామని తెలిపారు. ఒకవేళ 3.3.204 తేదీల్లో వారి యొక్క పోలియో చుక్కలు వేయు బూత్ పరిధిలోని నలుగురు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి విచారించి పోలియో చుక్కలు వేసుకొని బిడ్డలకు పోలియో చుక్కలు వేసి వారి ఇంటిపైన మార్కింగ్ చేస్తారని తెలిపారు. పోలియో చుక్కలు వేయించుకున్న ప్రతి బిడ్డ యొక్క ఎడమ చేతి వేలికి జెన్షన్ వైలెట్‌తో మార్కింగ్ చేస్తారని తెలిపారు. కావున అన్ని అనుబంధ శాఖల వారు, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఈ జాతీయ సామూహిక పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని పోలియో రహిత సమాజ స్థాపన లక్ష్యాన్ని సాధించుటలో భాగస్వామ్యమై విజయం సాదిద్ధామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, డిసిహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, డిఐఒ డాక్టర్ ఉషశ్రీ, ఐసిడిఎస్ పిడి శశికళ, డిఇఒ శివప్రకాశ్‌రెడ్డి, డిప్యూటి డెమో దేవశిరోమణి, ఆర్‌బిఎస్‌కె కో ఆర్డినేటర్ శివప్రతాప్, నైకది పిఎంఒ రియాజ్ బేగ్, ఆర్‌టిసి డిపో డిప్యూటి మేనేజర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం యొక్క గోడ పత్రికలు ఆవిష్కరించారు.



**పులివెందుల, వేముల మండలాల్లో**

# ఎంపీ అవినాష్‌రెడ్డి సుడిగాలి పర్యటన

### పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ



**పులివెందుల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోమవారం పులివెందుల, వేముల మండలాల్లో సుడిగాలి పర్యటన చేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. సోమవారం ఉదయం 4.00గంటలకే తన నివాసంలో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. స్థానికుల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించారు. ప్రజాదర్బార్ కార్యక్రమం సుమారు ఐదు గంటల పాటు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని నగరిగుట్టలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వేముల మండలంలోని వేల్పుల గ్రామ పంచాయతీలో పరిధిలో ఆయన పర్యటించారు. స్థానిక మబ్బుచింతలపల్లె క్రాస్‌లో రూ.14 లక్షలతో నిర్మించిన భ్రమరాంబిక దేవాలయాన్ని ఎంపీ ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. బెస్తవారిపల్లెకు చేరుకుని జగనన్న కాలనీలో ఇంటింటా తిరిగి వారి సాదక బాదకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేల్పుల సమీపంలో మదరసా పాఠశాలలో సుమారు రూ.60లక్షలతో నిర్మించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అనంతరం వేల్పులకు చేరుకుని మాజీ మండలాధ్యక్షురాలు ఉషారాణి, మాజీ మండల ఉపాధ్యక్షుడు రామలింగారెడ్డి తన తండ్రి పేరున నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎంపీ ప్రారంభించారు. అనంతరం రూ.1.70కోట్లతో నిర్మించిన వేల్పుల ప్రాథమిక పాఠశాలను ఎంపీ ప్రారంభించారు. అనంతరం రూ.20లక్షలతో నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం, రూ.70లక్షలతో నిర్మించిన శ్రీకృష్ణ ఆలయాన్ని, రూ.10లక్షలతో నిర్మించిన అంకాలమ్మ ఆలయాన్ని ఎంపీ ప్రారంభించి పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లా గంగాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బయపు రెడ్డి, వేల్పుల సర్పంచి, ఎంపీటీసీ, మాజీ సర్పంచి పార్వతమ్మ, తొండూరు మండల వైకాపా ఇన్‌ఛార్జి వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్ కుమార్‌రెడ్డి, వేముల మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, దేవదాయ శాఖ అధికారులు, తహసీల్దారు, ఎంపీడీవోలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 33వ డివిజన్‌లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

**కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

నగరంలోని 33వ డివిజన్‌లో గల చిలకలబావి ప్రాంతంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి కడప నియోజకవర్గ టీడీపీ జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి గడప గడపకు వెళ్లి తెదేపా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల్, జమాల్, బిట్టా శ్రీధర్, ముస్తాక్, జహీర్, కిరణ్, ఆజాం, నర్రు, ఉస్మాన్, ఆలీం, సాదిక్, ఆషిఫ్ తదితరులు పాల్గొన్నారు.



**రూ. 2 కోట్ల సొంత నిధులతో**

# సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ

### ఎంజీ ఆటోనగర్‌లో హామీ నిలటెట్టుకున్న ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఎంజీ ఆటో నగర్‌లో గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ 2కోట్ల రూపాయలు తన సొంత నిధులతో రెండు ప్రధాన రహదారులలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎంజీ ఆటోనగర్ వ్యాపారులకు అసౌకర్యంగా ఉన్న ప్రధాన రెండు రహదారులలో రెండు కోట్ల తన సొంత నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడం సంతోష కరంగా ఉందన్నారు. గతంలో ఒక్కడి వ్యాపారులు చాలాసార్లు ప్రజాప్రతినిధులను కలిసి మొర పెట్టుకున్న సమస్యల పరిష్కారం కాలేదని తెలిపారు. స్థానిక సర్పంచ్‌తో కలిసి గత రెండు నెలల క్రితం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామని కానీ మధ్యలోనే ఆగిపోవడంతో కాస్త ఆలస్యం జరిగిన మాట వాస్తవమే అనాననరు. అందుకు తాను చింతిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత వ్యాపారులు పదేపదే తనని కలుస్తూ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులుగా అన్ని రకాలుగా వచ్చే నిధులు పూర్తి అవ్వడంతో విధిలేని పరిస్థితుల్లో తాను సొంత నిధులు ఏర్పాటుచేసి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. వారికి ఇచ్చిన హామీని నిలటెట్టుకున్నారని వారు కూడ తమను ఆశీర్వదించాలని అన్నారు. ఎంజీ ఆటోనగర్‌లోని వ్యాపారులు మాట్లాడుతూ రెండు కోట్లు తన సొంత నిధులతో ఎమ్మెల్యే రాచమల్లు సీమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఆయనకు ఈ ప్రాంత వ్యాపారులు రుణపడి ఉంటామని ఈ సంధర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, మైనార్టీ నాయకుడు నన్నేసాహెబ్, నాటక అకాడమి రాష్ట్ర డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, స్థానిక వ్యాపారులు, ఏఎస్ రాజాజయరం రెడ్డి పాల్గొన్నారు.

# పొదుపుతో ఆర్థిక సాధికారత

### - జిల్లాలో నేటి నుంచి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



**రాయచోటి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :**

ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని ఆర్థిక లాభాలను పొంది ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్‌బిఐ వారిర ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2024 ప్రచార పోస్టర్లను జెసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది 2024 ఫిబ్రవరి 26 నుంచి మార్చి 1 వరకు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది 2024 ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఒకటి వరకు జాల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రతి బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత గురించి బబ్యాంకు వచ్చే ప్రజలకు, లబ్దిదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. అలాగే డబ్బులను అవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, అప్రమత్తతతో వ్యవహరించడం అంశాలలో కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు పోటీలు నిర్వహిస్తారు. వీటిన్నటిపై ప్రజలందరూ అవగాహన కల్పించుకొని ఆర్థిక సాధికారతను సాధించాలని జెసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళ యథేచ్ఛగా ఎర్ర మట్టి అక్రమ తరలింపు

### రెవెన్యూ అధికారులకు తెలిసిన పట్టించుకోని వైనం

**సిద్ధవటం ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**

సిద్ధవటం మండల పరిధిలోని కడప రాజంపేట ప్రధాన రహదారి అనుకొని ఉన్న కనుమలో పల్లె గ్రామ సమీపంలో ఎర్ర మట్టి అక్రమ తరలింపు జరుగుతున్న విషయంపై కొద్దిరోజుల క్రితం వార్త పత్రిక నందు తరలిపోతున్న ఎర్రమట్టి కథనం రావడంతో పగటిపూట ఎర్ర మట్టి తరలింపును ఆపివేసి కొద్ది రోజులు ఎర్ర మట్టి తరలింపును ఆపివేశారు తిరిగి మూడు రోజుల నుండి రాత్రి సమయం లో ఎర్రమట్టి తరలింపు ప్రక్రియ యధావిధిగా కొనసాగుతున్నది సదరు విషయమై రెవెన్యూ ఉన్నాతాధికారులకు తెలిసిన ఎటువంటి ప్రయోజనం లేకపోయింది యద్దేచ్ఛగా రాత్రి సమయంలో ఎర్రమట్టి తరలింపు జరుగుతున్న తీరును అడ్డుకో కుండా నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్న అధికారులపై అటుగా పోతున్న ప్రయా ణి కులు సమీప గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రధాన రహదారి అను కుని ఎర్రమట్టి తరలిస్తున్న పట్టించుకోని సంబంధిత అధికారులు సుదూర ప్రాంతాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగు తున్న విషయాలపై ఏ విధంగా స్పందిస్తారో వారి విజ్ఞతకే వదిలేయవచ్చు ఇప్పటికైనా ఎర్రమట్టి తరలింపు ప్రక్రియ ఆగుతుందో లేక యధావిధిగా ఎర్రమట్టి తరలింపు ప్రక్రియ ఆగుతుందో లేక యధావిధంగా ఎర్రమట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది.



# కుప్పంలో టీడీపీది అభివృద్ధి చరిత్ర

### - పీలేరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిశోర్‌కుమార్‌రెడ్డి

**కలికిరి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



కుప్పంలో తెదేపా అధినేత అభివృద్ధి చేసిన చరిత్ర అని అదే వైసీపీది కుప్పంలో రక్త చరిత్ర అని పీలేరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సీఎం జగన్‌పై ఘాటు విమర్శలు కురిపించారు. సోమవారం కుప్పంలో సీఎం జగన్ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడుపై దిగజారి వయసుకు, అనుభవానికి గౌరవం ఇవ్వకుండా దిగ జారి మాట్లాడడం సీఎం జగన్‌కు సిగ్గుచేటన్నారు. నారా చంద్రబాబును విమర్శించే అర్హత సీఎంకు, పెద్దిరెడ్డి కుటుంబానికి లేదన్నారు. 13 శాతం కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తికి 5 ఏళ్లు తీసుకున్న జగన్ ఎన్నికల ముందు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. మహిళలపై హత్యాయత్నం కేసులు పెట్టిన జగన్ ఇప్పుడు బూటకపు మాటలు చెబితే జనం నమ్ముతారా అని ప్రశ్నించారు. కుప్పంలో జగన్ తెచ్చింది అభివృద్ధి కాదని హింసా రాజకీయాలు, గ్రానైట్ మాఫియాలు, భూ కబ్జాలని విమర్శించారు. పులివెందులలో నీళ్లివ్వలేక పంటలు ఎండబెట్టిన జగన్ కుప్పంలో నీళ్లంటూ షో చేస్తున్నాడన్నారు. సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే బాధితులను ఆదుకోని నువ్వు కుప్పాన్ని ఏమి ఉద్ధరిస్తావన్నారు. సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు రాయలేని జగన్ ప్రాజెక్టులు కడతాను నీల్లు ఇచ్చాను అంటే జనం నమ్ముతారా అన్నారు. మా కంటే ఒక్క ప్రాజెక్టు అయినా ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టామని నిరూపిస్తారా అని సవాల్ విసిరారు. తెదేపా హయాంలో ఒక్క రాయలసీమలోనే రూ.1244కోట్లు ఇరిగేషన్‌పై ఖర్చు చేశామని జగన్ ఇందులో ఒ వంతు ఖర్చు చేసినట్లు నిరూపించే దమ్ముందా అన్నారు. తెదేపా ప్రభుత్వం గండికోట నుంచి పులివెందులకు నీళ్లు ఎలా ఇచ్చిందో తెలియాలంటే జగన్ సొంత నియోజకవర్గంలో అడిగితే చెబుతారన్నారు. బాబాయి హత్యపై 5 ఏళ్లుగా సమాధానం చెప్పలేని జగన్ కుప్పం వెళ్లి హత్యా రాజకీయాల గురించి మాట్లాడుతున్నాడు. టీడీపీ జనసేన సీట్ల ప్రకటనలో జగన్‌కు వణుకు మొదలైందని దీంతో కులాల కుంపట్లను రాజేసే నీచపు పనులు మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు వసఉ్తున్న ఆధరణ చూసి చెడగొట్టేందుకు తప్పుడు ప్రచారాలతో బ్లూ మీడియాతో జగన్ విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్ని కుతంత్రాలు చేసినా వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపును ఆపలేరన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

ఖాజీపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఖాజీపేట పంచాయతీ టీచర్ కాలనీ 4వ వార్డులో టిడిపి ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు సిద్దారం ఖదీరుల్లా ఆధ్వ ర్యంలో ఇంటి ఇంటికి వెల్లి సార్వ త్రిక ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని ఈ ఎన్ని కల్లో చంద్రబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి అయ్యేలా చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దారం ఖదిరుల్లా, జాఫర్, కేకే బ్రదర్స్, ఎస్ఎండీ హుస్సేన్, రత్నకుమార్, చంద్రబాబు నాయుడు యాదవ్, షావుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్దికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

చాపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఆలయం అభివృద్దికి దేవస్థాన నూతన కమిటి సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామి రెడ్డి తెలిపారు. సోమవారం అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవ స్థానం అవరణంలో నూతన కమిటి ప్రమాణస్వీకార కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి మాట్లాడుతూ శైవక్షేత్రాలలో పురాతన ప్రసిద్ది చెందిన కాలజ్ఞాన వేత్త శ్రీమద్విరాట్ వీరబ్రహేంద్ర స్వామి స్వయంగా శిల్పం చెక్కి ప్రతిష్టించిన దేవా లయం అల్లాడుపల్లె వీరభద్రస్వామి సన్నిధి అని, స్వామి వారి దర్శనం కోసం మన జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడ పెద్ద ఎత్తున స్వామి వారి దర్శనం కోసం భక్తులు వస్తుంటారని ఆలయ అభివృద్దికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయ కమిటి చైర్మెన్‌గా అల్లాడుపల్లె గ్రామా నికి చెందిన గోసుల వెంకట సుబ్బారెడ్డి (ఉదయ్)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవదాయ శాఖ అధికారులు, చైర్మెన్, కమిటీ మెంబర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, అల్లాడుపల్లె సర్పంచ్ గోసుల కిశోర్ కుమార్ రెడ్డి, గోసుల నవీన్, ఆలయ కార్యనిర్వాహణ అదికారి శ్రీని వాసులు, అర్చకులు, సిబ్బంది, అల్లాడుపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా

చాపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఖాదర్ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మిం చిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్య క్రమానికి సోమవారం మైదు కూరు టీడీపి నియోజకవర్గ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఆశీర్వచనం తీర్ధప్రసాదాల అనంతరం ఆలయ కమిటీ సుధాకర్ యాదవ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, నాగులపల్లె ప్రభాకర్‌రెడ్డి, మేకల బాబు, వైవి సుబ్బా రెడ్డి, ప్రసాద్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ల సేవాసంఘం ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



రెడ్ల సేవాసంఘం, కళ్యాణ మండపం ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక అగస్తేశ్వ రాలయంలో శివోహం అన్న ప్రసాద సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్య క్రమానికి ఈ సోమవారం వారు సహకారం అందించారు. దాదాపు 500 మంది ప్రజలు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో రెడ్ల కళ్యాణ మండపం సిబ్బంది వెంకటేశ్వర్లు, శివోహం అన్న ప్రసాద సేవాసంఘం ప్రెసి డెంట్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మురుకూటి సూర్య నారాయణ రెడ్డి, సభ్యులు విజయకుమార్, నారాయణ, ఈశ్వరరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీలో దళితులకు తీవ్ర అన్యాయం

### టిడిపిలో చేరిన మాజీ జడ్పీటీసీ వెల్లాల భాస్కర్, ఎంపీటీసీ ప్రభావతి





ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

టిడిపిలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని మాజీ జడ్పీటీసీ వెల్లాల భాస్కర్ తెలిపారు. సోమవారం ఆయన సతీమణి పగిడేలా ఎంపీటీసీ ప్రభావతి దాదాపు 50కుటుంబాలకు చెందిన వారి అనుచరులతో కలిసి టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. వారికి సురేష్‌నాయుడు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో బీసీలకు, దళితు లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో తాను తన ప్రజలకు సేవ చేసే క్రమంలో టిడిపిలో చేరానని స్పష్టం చేశారు. టిడిలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర నాయ కులు సీఎం సురేష్‌నాయుడు మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ భాస్కర్, ఆయన సతీమణి ప్రభావతి అనుచరులు టిడిలో చేరడం ఆనందకరమన్నారు. త్వరలో వైసిపి నుండి టిడిపిలోకి భారీ చేరికలు ఉంటాయన్నారు. తానున్నది టిడిపి ప్రభుత్వమే అన్నారు. కార్యక్రమంలో వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, 22, 24 వార్డు ఇంచార్జ్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్‌బాష పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాలు అభి వృద్ధి చెందాలంటే తెలు గు దేశం పార్టీతోనే సాధ్యం అని టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం ప్రొద్దు టూరు మండలం పెద్దశెట్టి పల్లె పంచాయతీ పరిధిలో నరసింహపురం గ్రామంలో నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెల్లి తెలుగు దేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బండి భాస్కర్‌రెడ్డి, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, సర్పంచ్ మధు సూధన్, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాధఔెడ్డి, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, పొట్టిపాడు గంగాధర్, తమ్మిశెట్టి సురేంద్ర, బండారు గుర్రప్ప, ఉస్మాన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనపై సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్న ప్రజలు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జగన్ పాలనపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం స్థానిక 10, 11 వార్డులలో కౌన్సిలర్ గరిశ పాటి లక్ష్మిదేవి, ఇంచార్జ్ కసిరెడ్డి మహే శ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి సతీమణి రాచమల్లు రమాదేవి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ప్రతి ఇంటింకి వెల్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికలలో ప్రచా రంలో భాగంగా సమస్యలతో ప్రచారం నడిచేది అన్నారు. కానీ ఈ ఎన్నికల ప్రచారంలో తన బంధువుల ఇళ్లకు వెల్లినట్లుగా సంతోషంగా ఆదరిస్తున్నా రని తెలిపారు. రెండు వార్డులలో ప్రధాన సమస్యలు ఏమీ లేకపోగా కేవలం సాంకే తిక కారణాల వల్ల సంక్షేమ పధకాలు రాని వారు మాత్రమే సమస్యలను లేవనె త్తారు అన్నారు. వారికి ఎందుకు రాలేదు అన్నది పూర్తిగా వివరించగానే సంతృప్తి ని వ్యక్తం చేశారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పదో వార్డుకు 25కోట్లు, 11వ వార్డుకు 30కోట్లు నేరుగా వారి ఖాతాలో జమ చేశామన్నారు. ప్రొద్దుటూరు పుర పాలక సంఘం ద్వారా రెండు వార్డులకు కోటి రూపాయలతో మౌళిక వస తులు ఏర్పాటుచేశామన్నారు. 150కోట్లతో త్రాగునీటి అందించినట్లు తెలి పారు. బ్రతి కున్నంత వరకు రాష్ట్ర ప్రజలకు సేవ చేసి చనిపోయిన తర్వాత ప్రతి ఇంటిలో తన తండ్రి ఫోటో పక్కన తన ఫోటో ఉండాలన్న స్వార్థంతోనే సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో ప్రతి కుటుం బానికి మేలు జరిగి ఉంటేనే తిరిగి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే గా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అధారిటి మెంబర్ కాకర్ల నాగశేవారెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి, 11వ వార్డు వైసిపి ఇంచార్జ్ కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, వినోద్ రెడ్డి స్థానిక వైసీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌమ్యనాథుని మొక్కు తీర్చుకున్న ఎంపీ రఘునాథరెడ్డి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి సోమవారం సౌమ్య నాథుని దర్శించి మొక్కు తీర్చు కున్నారు. ఆలయంలో 108 ప్రదక్షి ణలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుని హోదా మొదటిసారి వచ్చిన రఘు నాథరెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన వెంట నంద లూరు ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ యోగీశ్వర్‌రెడ్డి, జడ్‌పిటిసి ఉషా వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు.

## పాటూరులో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మేడా రఘునాథరెడ్డి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పాటూరులో రూ. 20.38 లక్షల తో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాజ్య సభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి సోమవారం ప్రారంభించారు. కార క్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి నేతలు కసిరెడ్డి రమేష్‌రెడ్డి, జడ్‌పిటిసి ఉషా వెంకటసుబ్బారెడ్డి, స్థానిక మైనార్టీ నేతలు అమీర్ పాల్గొన్నారు.

**రఘునాథరెడ్డిని కలిసిన అజంతమ్మ**

రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్, సుండుపల్లి వైసిపి నాయకురాలు అజంతమ్మ సోమవారం రఘునాథరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సుండుపల్లి మండ లం లోని పలువురు ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, వీరబల్లి, ఒంటిమిట్ట మండ లాలకు చెందిన ముఖ్య నేతలు కూడా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం సురేష్ నాయుడుకు సేవారత్న బిరుదు ప్రదానం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పట్టణంలోని పీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం మన ప్రజాసేవా సమితి వారి ఆధ్వర్యం లో అన్నా క్యాంటీన్ 200రోజులు విజయవంతంగా నిర్వ హించిన అన్నా క్యాంటీన్ అధినేత సీఎం సురేష్‌నాయుడుకు ప్రొద్దుటూరు సేవా రత్న బిరుదు ప్రధానం చేశారు. అన్నా క్యాంటీన్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ కి సిరిపురి సేవాతన్న బిరుదు ప్రధానం చేశారు. మన ప్రజాసేవాసమితి వ్యవ స్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ అన్నక్యాంటీన్ ఏర్పాటు చేసిమూడు ముబైల్ ద్వారా భోజనం సదుపాయం ఏర్పాటుచేసి అలాగే అన్నా క్యాంటీన్ నందు ప్రతిరోజు 500మందికి భోజన సదుపాయం కలిగించడం పేదవాడి ఆకలి తీర్చడంలో చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణీ కుల కు అన్నా క్యాంటీన్‌లో సౌకర్యం కల్పించడం సంతోషించదగ్గ విశయం అన్నారు. వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ అన్నాక్యాంటీన్ ఏర్పాటుకు ఆయన వంతు తోడ్పాటు ఆయన సలహాలతో అన్నక్యాంటీన్ ఇలానే కొనసాగించాలని తెలిపారు.

## అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రైల్వేస్టేషన్ల అభివృద్ధి

### విర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమక్షంలో 554 రైల్వేస్టేషన్ల మరమ్మ త్తులు 1500ల రోడ్డు ఓవర్ బ్రిడ్జెస్ అండర్ పాసు లను ప్రధాని నరేంద్ర మోడి సోమ వారం విర్చువల్‌గా ప్రారంభించి నట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు వంక ధార నరేంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌లో స్థాని క నాయకులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కోశాధికారి జయలక్ష్మి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కుమారి, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శివకళ్యాణి, ప్రధాన కార్యదర్శి చలపతిరావు, మీడియా ఇం చార్జ్ నరేష్‌కుమార్, ఎస్టీమోర్చా టౌన్ అధ్యక్షులు రమణయ్య, బీజేపీ సీని యర్ నాయకులు పాతకోట రాఘవేంద్రారెడ్డి, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు హరి ప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు నరసింహ, ప్రకాష్ బీజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగిడేల ఎంపిటిసి వైసిపి కి రాజీనామ

రాజుపాళెం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.



మండల పరిధిలోని పగిడేల ఎంపిటిసి సభ్యురాలు రామనాధుల ప్రభావతి, ఆమె భర్త మాజీ జడ్‌పి టిసి సభ్యుడు భాస్కర్ వైసిపి సభ్యత్వంనకు రాజీనామ చేస్తున్నట్లు సోమవారం ప్రక టిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగను మోహన్‌రెడ్డి, ఆయన తండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అంటే చాలా ఇష్టమనీ, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వ్యవహారం నచ్చకనే మేము పార్టికి దూరం అవుతున్నామని తెలి పారు. వారి రాజీనామ పత్రంను చూపారు. ప్రొద్దుటూరులో సి.యం. సురేష్ నాయుడు సమక్షంలో వారు టిడిపి కండువా కప్పుకొన్నారు.

## నేటి నుండి శివాలయంలో హరికథా సప్తాహం

### శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో వెల సిన శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాల యం శివాలయంలో మాఘమా సాన్ని పురస్కరించుకొనిలయకారు డైన పరమేశ్వరుని ఆలయ ప్రాంగ ణంలో నేటి నుండి మార్చి 4వరకు ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుండి అన్నమయ్య కళా పీఠం యడవల్లి రమణయ్య భాగవతార్ ఆధ్వర్యంలో హరికథా సప్తాహం నిర్వహించనున్నట్లు చైర్మెన్ కొత్తమిద్దె రఘు రామిరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక శివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాఘమాసం పురస్కరించుకొని శివరాత్రి మహోత్సవాల్లో బాగం గా పరమే శ్వరుని ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ 7రోజుల పాటు జరిగే హరికథా సప్తాహంలో భూకైలాస్ భర్త మార్కండేయ శివలీలలు, పార్వతి కళ్యాణం, మహా భర్త రావణ విజయం, దక్ష యజ్ఞం లాంటి హరికథ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ హరికథ సప్తాహం లో నాయిని లక్ష్మికుమారి భాగవతారిని ముప్పవరకు సింహాచల శాస్త్రీ బాగవతార్ ఎస్ వేదవలి భాగవరతారణి జయంతి సావిత్రి భాగవతారినిలు పాల్గొంటా రన్నారు. ప్రొద్దు టూరు పరిసర ప్రాంతాల ప్రజలు, శివ భక్తులు విరివిగా పాల్గొని పరమేశ్వరుని పాత్రులు కాగరని ఆయన కోరారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివమాల ధరించిన సాములతో 108 మంది స్త్రీలతో కళాశాల ఊరేగింపుతో శివ దీపో త్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శివ దీపోత్స వానికి భక్తులు విరివిగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వెంకటేష్, మల్లికార్జున, గోవర్దన్ రెడ్డి, భక్తులు ఎడవల్లి రమణయ్య, శ్రీనరివాసరెడ్డి,, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గర్బిణీలకు సమతుల్య ఆహారం అవసరం

మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:



మండలంలోని ఒని పెంట కెవికె కృషి విజ్ఞాన కేంద్రం నందు గర్బిణీ స్త్రీలు పాలిచ్చే తల్లుల పోషకాహార లోపాలు వాటి నివారన చర్యలు అనే అంశంపై డాక్టర్ బి.యస్ కాంతిశ్రీ, శాస్త్రవేత్త, గృహ విజ్ఞాన విభాగం, అంగన్వాడీ టీచర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమమునకు మైదు కూరు డివిజన్ సిడిపిఓ (ఐసిడిఎస్) ఎఫ్.శ్రీదేవి అధ్యక్ష వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మపాలిచ్చే తల్లులు ఆహార అలవాట్లు వారి పోషక అవసరాలను తీర్చేటట్లుగా ఉన్నట్లయితే ఆరోగ్య సమస్య లు తలెత్తకుండా చూసుకోవచ్చని. ఈ దిశలో పనిచేసే అంగన్వాడీ కార్య కర్తలకు ఈ శిక్షణ ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ శ్రీ విద్యా రాణి, శాస్త్రవేత్త ఇన్చార్జి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు నాలెడ్జ్ ఆఫ్ గైడెన్స్‌లో భాగంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు తాము నిర్వహిస్తామని తద్వారా లబ్దిదారులకు ఉపయోగం పెరుగుతుందని అన్నారు. అనంతరం డాక్టర్ కాంతిశ్రీ, కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి వివిధ రకాలైన పోషకా హారాల వల్ల గర్బణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు కలిగే లబ్ది, తవాటిని తీసుకోవడం వల్ల లోపాలను ఎలా నివారించవచ్చో వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## సుందరయ్య నగర్ సమస్యలను పరిష్కరించాలి: సిపిఎం

మైదుకూరు పిబ్రవరి 26, ప్రభాత వార్త



మైదుకూరు మునిసిపాలిటీ పరిదిలోని 22వ వార్డు సుందర య్య నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రభు త్వా న్ని డిమాండ్ చేశారు. సోమవారం మైదుకూరు తహాశీల్దారు కార్యా లయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్యనగర్ వాసులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలనీలో గత ఏడు సంవత్సరాలుగా దాదాపు 150 కుటుంబాలు యస్సి, యస్టి, బిసి, మైనారిటి పేద లు జీవనం సాగిస్తున్నారని, కాలనీలో ఎటువంటి మౌలిక సదుపాయాలు లేక పోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపాలిటీ నడిబోడ్డులో వున్న కాలనీలో వీధి ధీపాలు, రోడ్లు లేవని కాలనీ ప్రజలే మట్టి రోడ్లు ఎర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఇండ్లకు డోరు నెంబర్లు, విద్యుత్ మీటర్లు, ఎర్పాటు చేయాలని, డికేటి పట్టాలు మంజూరు చేసి పక్కా భవనాలు మంజూరు చేయాలని డిమాండు చేశారు. అనంతరము డిప్యూటి తాహ శీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, మండల కమీటి సభ్యులు గురయ్య, బిబి, నాయకులు రవి, సుధాకర్, ఇమాం, గంగమ్మ, బాలరాజు, సుబ్బమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

## 28వ డివిజన్‌లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

కడప నగరంలోని 28వ డివి జన్‌లో గల శారదా నిలయం స్కూ లు ప్రాంతంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీని వాసరెడ్డి గడప గడపకు వెళ్లి చంద్ర బాబునాయుడు ప్రకటించిన ఆరు పథకాల గురించి ప్రజలకు వివరిం చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబజార్, రాఘవ, ఇమ్రాన్, జిమ్ బాషా, మొహమ్మద్, అల్లాబకాష్, తదితర ముఖ్య నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమయం మించిపోలేదు.. అధైర్యపడొద్దు..

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



టీడీపీ టికెట్‌పై నియోజక వర్గం లోని తెదేపా, జనసేన పార్టీల నాయ కులు, కార్యకర్తలు అధైర్య పడొద్దని ఇంకా సమయం మించి పోలేదని అధిష్టానం అభ్యర్థి ఎంపికలో ఇంకా పునరా లోచన లో ఉందని నియోజక వర్గంలోని ఆరు మండలాల టీడీపీ, జనసేన నాయ కులు, అభిమానులకు తెదేపా నాయకుడు ప్రముఖ పారి శ్రామికవేత్త కొండా నరేంద్ర సూచించారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గత దశాబ్ద కాలంగా తెదేపాలో సామాజిక కార్యక్రమాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలతో ఎంతో సేవ చేస్తున్నానని అధి ష్టానం నేను చేసిన సేవను గుర్తిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. తెదేపా, జనసేన పార్టీల అధినేతలు నా అభ్యర్థిత్వంపై పునరాలోచిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అంత వరకు సమన్వ యం పాటించి మన చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి సహకరింఅంచాలని కోరారు. ఈ సందర్బంగా కొండా నరేంద్రకు మద్దతుగా నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున కొండా నరేంద్రకు సంఘీభావం తెలిపి తంబళ్లపల్లెలో మీ నాయకత్వమే కావాలని సోమవారం ఉదయం నుంచి ఫోన్ల ద్వారా ప్రత్యక్షంగా కలిసి మద్దతు ప్రకటించడం విశేషం.

## కొండ సుంకేసులలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

### రాళ్లతో, ఇనుప కడ్డీలతో దాడి ... – 15 మందిపై కేసు నమోదు

జమ్మలమడుగు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వైసీపీ, టీడీపీ నేతలు కార్యకర్తలు మాటల యుద్ధం తోనే కాక చేతులు చేసుకునే స్థాయికి చేరుకుంది. మొన్న ముద్దనూరు మండల కేంద్రంలో జరిగిన గొడవ మరువక ముందే నిన్న పెద్దముడి యం మండలం కొండ సుంకేసులలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వివాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం రాత్రి తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి కొండ సుంకేసుల గ్రామంలో పర్యటించి కొన్ని కుటుంబాలను టీడీపీలోకి చేర్చుకోవడం జరిగింది. జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి కూడా హాజరై ప్రసంగించారు. అనంతరం భూపేష్ మాట్లాడుతూ గ్రామానికి సంబం ధించిన కొన్ని నిధులు దారి మళ్లాయని విమర్శలు చేశారు. ఇవి సోషల్ మీడియా లో రావడం వలన సోమవారం ఇరువురు పార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడికి దిగారు. ఈ దాడిలో టీడీపీ కార్యకర్తలకు, వైసీపీ కార్యకర్తలకు గాయా లయ్యాయి. కొంత మందికి చిన్న చిన్న గాయాలు, మూగ దెబ్బలు తగిలాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి క్షతగాత్రులను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఎస్సై రామకృష్ణ ఇరుపార్టీలకు చెందిన 15 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గాయాలైన కార్యకర్తలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## ఎన్నికల నేపథ్యంలో యాంటీ రయట్ డ్రిల్ శిక్షణ

### – జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు కృతజ్ఞతలు తెలిపిన సిబ్బంది

కడప క్రైం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఇటీవల ప్రారంభమైన యాంటీ రయట్ డ్రిల్ శిక్షణ ముమ్మ రంగా కొనసాగు తోంది. 4వ రోజు సోమవారం సివిల్, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది నూతనో త్సా హంతో శిక్షణలో పాల్గొన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణా రావు, శిక్షణను పరిశీలించి హాజరైన పోలీసు సిబ్బంది స్పందనను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్బంగా సిబ్బంది స్పందిస్తూ జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు ఆలో చనా విధానానికి తగ్గట్లు తాము మరింత మెరుగైన విధులు నిర్వర్తిం చేం దుకు కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిం చే, విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను ఉక్కుపాదంతో అణచి వేసేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంఘ విద్రో హక శక్తుల వెన్నులో వణుకు పుట్టించేలా కీలకంగా పని చేస్తుం దన్నారు. ఇలాం టి కోర్సు వల్ల తామంతా సమిష్టిగా ఉన్నామన్న ధైర్యాన్నిస్తుందని పేర్కొన్నారు.

## న్యాయసాధన సభకు బయలు దేరిన జిల్లా యువజన కాంగ్రెస్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు సోమవారం అనం త పురంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి అధ్యక్షతన న్యాయ సాధన పేరుతో జరుగు బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొనున్న సంద ర్భంగా సభ విజయవంతం కోసం కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు బండి సుమంత్‌కుమార్ అధ్యక్షతన భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయ కులు అధిక సంఖ్యలో యువత బయలుదేరారు. బండి సుమంత్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ శంఖారావం పూరించనుందని ఈ సభకు ఐదు కోట్ల ఆంధ్రా ప్రజ లకు భరోసా ఇస్తుందని నాడు విభజన చట్టంలో పేర్కొన్న హామీలు ప్రత్యేక హోదా జిల్లా ఉక్కు పరిశ్రమ, పోలవరం తదితర హామీలన్నీ కాంగ్రెస్‌తోనే సాధ్య మన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు.

## ఆర్టీసీ గ్యారేజీ సిబ్బందికి విలీనం ముందు ఇన్సెంటివ్ స్కీం, అలవెన్సులు చెల్లించాలి

### – ఆర్టీసీ ఈయూ నాయకులు డిమాండ్




కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఏపీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయక ముందున్న గ్యారేజీ ట్రాఫిక్ సిబ్బందికి ఇచ్చే అలవెన్సు లు, ఇన్‌సెంటీవ్ స్కీంలను ప్రధానం గా విలీ నంకు ముందున్న రిఫరల్ ఆసుపత్రి వైద్య సౌకర్యాలు పాత పద్ధతిలో ఉండేలా ప్రభుత్వం ఆర్టీసీ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఉద్యోగులకకు 24ఇంటు7 విధులు నిర్వహించే పద్ధతి ఉన్నందున విలీనానికి ముందున్న గ్యారెజజీ సిబ్బం దికి ఇచ్చే నైట్ షిఫ్ట్ అలవెన్సుతో పాటు అన్ని అలవెన్సులు చెల్లించాలని ఏపీపీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం కడప జోన్‌లో ఉన్న 52 డిపోల గ్యారేజీ సిబ్బందితో జరిగిన సదస్సు తీర్మాణంలో వారు ప్రసం గించారు. సమావేశంలో జోనల్ కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ రాజు, రాష్ట్ర నాయకులు మజీద్, ముగమ్మ, రాధాకృష్ణ, జోనల్ కమిటీ సభ్యులు, 8 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, 52 డిపోల గ్యారేజీ కమిటీ నాయకులు, నాన్ ఆపరేషన్ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైడ్రాప్స్ ఫిటాలిస్‌కు అత్యాధునిక వైద్య చికిత్స

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పురిటి బిడ్డలకు వచ్చే హైడ్రా ప్స్ ఫీటాలిస్ వ్యాధికి కె.ఎస్.హెచ్ చిన్నపిల్లల ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నా యని ప్రముఖ పురిటి చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.కె.సద్దాం హుసేన్ తెలిపారు. సోమవారం నగ రంలోని బాలాజీనగర్‌లో ఉన్న కేఎస్‌హెచ్ చిన్నపిల్లల ఆసుపత్రిలో ఆయన విలేక రులతో మాట్లాడారు. నవజాత శిశువుకు వైద్య పరీక్షల అనంతరం డాక్టర్లు హిమో గ్లోబిన్ 4 పాయింట్లుందని రక్తంలో ఇన్ఫెక్షన్ ఉందని హైదరాబాదు, బెంగళూరు నగరాలకు వెళ్లాలని సూచించారన్నారు. అయితే వారు కెఎస్ఎహెచ్ చిన్నపిల్లల ఆసుపత్రి గురించి తెలుసుకొని వచ్చారని చెప్పారు. హైడ్రాప్స్ ఫీటాలిస్, హార్ట్ ఫెయిల్యూర్, ప్రమాదకరమైన కామెర్లు అనే వ్యాధితో శిశువు జన్మించారని తెలి పారు. ఇలాంటి వ్యాధితో పుట్టిన పిల్లలకు పుట్టిన వెంటనే వవెంటి లేటర్‌తో పాటు గుండె సంబంధిత మందులు, రక్త మార్పిడి చికిత్సలు అవసర మవుతా యన్నారు. ఎన్ఐసీయూ, పీఐసీయూ సౌకర్యాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయని అత్యాధునిక సాంకేతిక పరికరాలు, ఆధునిక వసతులు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు విజయ్, రాజేశ్వరి మాట్లాడుతూ తమ బిడ్డకు డా.సద్దాం హుసేన్, ఆయన సతీమణి డా.సుమి యాలు పునర్జన్మ ప్రసా దించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేఎస్‌హెచ్ చిన్నపిల్లల ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

రాచకుంట శివమ్మ, భర్త వెంకటరమణ, తిమ్మాయపాళెం (గ్రా), చిట్వేలి (మం), అన్న మయ్య జిల్లా, ఏపీ, నా పాస్ పోర్టు నెం. N3271763 పాస్‌పోర్టు పోయినది. దొరికినచో సెల్ నెం.7731888574 కు తెలుపగలరు.

## పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– వైద్యాధికారి చిన్నరెడ్డప్ప

కలికిరి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లో మార్చి 3వ తేదీ జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పంచాయతీలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని మేడికుర్తి వవైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప వైద్యసిబ్బందిని ఆదేశించారు. సోమవారం మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 5366 మంది 0-5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేయడానికి 35 బూతులు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీలోని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు సమాచారం ఇచ్చి కార్యక్రమం రోజు తమ చిన్న పిల్లలను పల్స్ పోలియో కేంద్రానికి తెచ్చి చుక్కలు వేయించుకోవాల్సిన బాధ్యత వైద్యసిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ హేమలత, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న విజేతలకు బహుమతులు పంపిణీ

కలికిరి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 28న ఇటీవల పీలేరు నియోజకవర్గం పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.ఈ బహుమతులు కలికిరి-2,3, మహల్ పంచాయతీలోని ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులను తీసుకొని కార్యదర్శులు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమానికి పంచాయతీలోని ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## భక్తులకు మెరుగైన సేవలు అందించండి

– పట్టెం గురు ప్రసాద్

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



భక్తులకు మెరుగైన సేవలు అందించాలని కర్నూలు దేవాదాయశాఖ ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్ సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివ రాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షణలో భాగంగా విచ్చేసి మాట్లాడారు. ఆయ వెంట ఈఓ శ్రీనివాసులు, ఛైర్మన్ నాగమల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి తుర్లు ఆనంద యాదవ్

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె, మదనపల్లి నియోజకవర్గాలలో వేలాదిగా చేనేత కార్మికుల సమస్యలను పట్టించుకునే వారు కరవయ్యారని నన్ను రాజంపేట పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే చేనేత కార్మికుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి తుర్లు ఆనంద యాదవ్ హామీ ఇచ్చారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గంలోని చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిగా వెనకబడిన రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం వ్యవసాయం, విద్య, ఉద్యోగం, మౌలిక సదుపాయాలు కరువు అయ్యాయని మౌలిక సదుపాయాలు కరువు అయ్యాయని వీటి పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం వహించారని తెలిపారు. నేను ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టి అడ్వకేట్‌గా పని చేస్తూ ప్రజల సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించానని ప్రతి సమస్య పరిష్కారానికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.నవీన్ యాదవ్, రఫీ, శ్రీనాథ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గిరి, కార్యకర్తలు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## వాలంటీర్లను సన్మానించిన ఎమ్మెల్యే

కమలాపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



కమలాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గ్రామ వార్డు వాలంటీర్ల సేవలకు సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర పురస్కారాలను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి వాలంటీర్లకు అందించి వారిని శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, అధికారులు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29న మదనపల్లె మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

మదనపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 29న గురువారం ఉదయం 11గంటలకు జరుగుతుందని చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాసమస్యలపై చర్చించి అజెండాలో పేర్కొన్న అంశాలను ఆమోదించడం జరుగుతుందన్నారు. ఈసమావేశానికి కౌన్సిలర్లు, మున్సిపాలిటిలోని అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## తాడేపల్లిగూడెం బహిరంగసభను విజయవంతం చేయండి

జనసేన నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు

మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



తాడేపల్లెగూడెంలో జనసేన, టిడిపి ఉమ్మడి బహిరంగసభను విజయవంతం చేయాలని జనసేన నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 28న తాడేపల్లె గూడెంలో జరిగే జనసేన, టిడిపి ఉమ్మడి బహిరంగసభకు మదనపల్లె జనసేన కుటుంబసభ్యులు ప్రతి ఒక్కరూ హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. మంగళవారం మద్యాహ్నం బర్నావీధిలోని జనసేనపార్టీ కార్యాలయం నుంచి బహిరంగసభకు వాహనాలు బయలుదేరుతాయన్నారు. నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు అందరూ తరలి రావాలని కోరారు. అనంతరం రూరల్ మండలంలోని సిటిఎం నల్లవీర గంగాభవాని అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారికిప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, హరిప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రైవేటు హాస్పిటల్స్ అధ్యక్షులుగా ఏవి.సుబ్బారెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రైవేటు ఆసుపత్రుల, నర్సింగ్‌హోమ్స్ అసోసియేషన్స్(ఏపిఎన్ఎ) అధ్యక్షులుగా డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా డాక్టర్లకు సంబంధించిన ఎన్నో రకాల అసోసియేషన్ విభాగాల్లో సేవలు అందించడం జరిగిందన్నారు. గతంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)హార్సిలీహిల్స్ బ్రాంచ్ సెక్రటరీగా మూడేళ్ళు, అధ్యక్షులుగా మూడేళ్ళు పనిచేయడం జరిగిందన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు. మెడికల్‌కళాశాలలో ఉన్నప్పుడు జూనియర్స్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, విద్యార్థి యూనియన్ లీడర్‌గా పనిచేయడం జరిగిందన్నారు. కోవిడ్ సమయంలో డాక్టర్లకు ప్రభుత్వానికి మద్య సమన్వయం చేయడం కొరకు అనేక సేవలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల పలువురు ఆయనను అభినందించడం జరిగిందన్నారు.

## మార్చి 1న చలో తాడేపల్లిగూడెం




కురబలకోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

మార్చి 1న దూదేకుల ఫెడరేషన్ సమావేశానికి తాడేపల్లెకు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆ సంఘం నాయకులు, సభ్యులు హాజరుకావాలని ఆ సంఘం అన్నమయ్యజిల్లా కార్యదర్శి కె.ఫజురుల్లా, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఫజరుల్లాలు మాట్లాడుతూ రాష్ట్ర దూదేకులసంఘం ఫెడరేషన్ ఛైర్మెన్ రసూల్ ఇచ్చిన పిలుపు మేరకు హాజరు కావాలని వారు కోరారు. ఈ సమావేశానికి అక్కడ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఫెడరేషన్ సమావేశం జరుగుతుందని వారు తెలిపారు.

## లారీ ద్విచక్ర వాహనంఢీ మహిళ మృతి

పెద్దమండ్యం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



లారీద్విచక్రవాహనం ఢీకొనిమహిళ మతిచెందిన సంఘటన సోమవారం పెద్దమండ్యం మండలంలో నగరివద్ద జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని కలిచెర్లనుండి దోసకాయంలోడుతో రాయచోటికి కాటవేయుటకు వెళుతుండగా మార్గమద్యంలో నగరివద్ద చిన్నమండ్యంనుండికలిచెర్లకు ద్విచక్రవాహనంలో వెళుతున్నఫర్హానా(35)భర్తముబారక్‌లు అదుపుతప్పి లారీఎపి39యుఎఫ్4779 ఐచర్‌ఢీకొంది.ఆప్రమాదంలో ఫర్హానారోడ్డుపై పడడంతో తలగుతీవ్రగాయంకాగా ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. భర్తకు స్వల్పగాయాలుఅయ్యాయి.రాయచోటి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనాస్థలాన్నిపరిశీలించి కేసు నమోదుచేసిదర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

## జగన్ రెడ్డి వైరస్‌ను తరిమికొట్టేందుకు తెదేపా జనసేన ఒకటైయ్యారు

తెదేపా గెలుపుతో రాష్ట్రంలో మారనున్న రూపురేఖలు

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటా నల్లారి

పీలేరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః



రాష్ట్రానికి పట్టిన జగన్ రెడ్డి వైరస్‌ను తరిమికొట్టేందుకు తెదేపా, జనసేన ఒక్కటైయ్యామని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు విశ్రమించేదిలేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రత్నం స్కూల్, కొత్తపల్లె రోడ్డు, రాజీవన్‌గనర్ కాలనీ పలు ప్రాంతాల్లో తెదేపా- జనసేన కార్యకర్తలతో కలిసి బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం చేపట్టి తెదేపా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా పాలనలో అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా పేద విద్యార్థులకు విదేశాల్లో గొప్ప చదువులు చదివించిన ఘనత తెదేపాదేనని ఎస్సీలకు కార్పోరేషన్‌ల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి సహాయం అందించారన్నారు. బెస్టు అవైలబుల్ స్కూల్ స్కీమ్ ద్వారా ఎస్సీ విద్యార్థులకు కార్పోరేట్ విద్యను ఉచితంగా అందించారన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌ల నిధులు నిర్వీర్యం చేస్తూ ఒక్క లోను కూడా ఇవ్వకుండా ఎస్సీలకు ఆర్థికంగా నష్టపరిచారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేది ప్రజలేనని ప్రజలను విస్మరించే ప్రభుత్వాలు ఓటమి పాలవడం ఖాయమన్నారు. తెదేపా- జనసేన కూటమితో రాష్ట్ర రూపురేఖలు మారనున్నాయని ప్రజల నిర్ణయాన్ని కట్టుబడి ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా,జనసేన నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 29న కలిచెర్ల మౌలాకా పహాడ్ ఉరుసు గంధం మహోత్సవం

ఉచిత కంటి వైద్య శిబిరం

పెద్దమండ్యం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మౌలాకాపహాడ్ వెల్ఫేర్‌సొసైటీ హజరత్‌ఖ్వాజా సయ్యద్‌షా ఆరిఫుల్లా హుస్సేని,ఛిష్టి ఉల్‌ఖాదరీ ఆధ్వర్యంలో ఉరుసే షరీఫ్ గంధం మహోత్సవంను ఈ నెల29న కలిచెర్లమౌలాకా పహాడ్ నందు గురువారంనిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అదేరోజు ఉదయం 9గంటలకు తిరుపతికి చెందిన శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచితవైద్య శిబిరం మద్యాహ్నం 1 గంట వరకూ నిర్వహించి ఉచితమందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గందం మహోత్సవం 6.45గంటలకు కడప పీఠాధిపతి, మౌలాకాపహాడ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరంఉచితభోజనాలు ఏర్పా చేయడం జరిగిందన్నారు. రాత్రి 8.30గంటలకు సుప్రసిద్ధ దానిష్‌ఖాన్ ఖవ్వాల్‌చే పాటకచ్చేరి నిర్వహించ బడుతుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు, ప్రజలు వినియోగించుకుని భక్తులు మొక్కుబడులు తీర్చుకోవాలని కోరారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంటు విజేత రాయచోటి జట్టు

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః




బ్యాడ్మింటన్ టోర్నమెంటులో రాయచోటి జట్టు విజేతగా నిలిచింది. పీలేరు ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ టీం ద్వారా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ రామమోమన్‌రెడ్డి నిర్వహించిన పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంటు పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఇండోర్‌స్టేడియంలో అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి వచ్చిన 40 జట్ల మద్య పోటీలు జరిగాయి. పీలేరు- రాయచోటి, సుండుపల్లె- మదనపల్లె జట్ల మద్య జరిగిన సెమీఫైనల్ లో ప్రథమ స్థానంలో రాయచోటి జట్టు, ద్వితీయ స్థానంలో పీలేరు జట్టు , తతీయ స్థానంలో సుండుపల్లె జట్టు, నాలుగో స్థానంలో మదనపల్లె జట్టు నిలిచాయి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7వేలు, తతీయ బహుమతి రూ.5వేలు, చతుర్ధ బహుమతి రూ.3వేలు నగదుతో పాటు ట్రోఫీలు , మెడల్స్ బహుకరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామమోహన్‌రెడ్డి, భాస్కర్, సూర్యనారాయణరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, శశిభూషణ్‌రెడ్డి, మౌర్యారెడ్డి, సీనియర్ క్రీడాకారులుతో పాటు చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా కల్వర్టు నిర్మాణ పనులు

వేంపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ః



వేంపల్లె పట్టణంలో ఎక్కడ చూసినా కల్వర్టు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని టీడీపీ నేత మహమ్మద్ షబ్బీర్ ధ్వజమెత్తారు. సోమవారం వేంపల్లెలో జరుగుతున్న డ్రైనేజి కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా వేంపల్లెలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎక్కడపడితే అక్కడ గుంతలు తవ్విపెట్టారని, రోడ్లు అధ్వాన్నంగా తయారైనట్లు వాపోయారు. నెలల తరబడి పనులతో ప్రజలు, వ్యాపారస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. సీఎం జగన్ ప్రాతినిథ్యం వహించే తన నియోజకవర్గంలోని వేంపల్లెలో ఇలా జరగడం సిగ్గుచేటన్నారు. నాయకులు, అధికారులు పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండిపడ్డారు. అలాగే కడప-పులివెందుల రోడ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వెంటనే పనులు పూర్తి చేయాలని, లేకుంటే తవ్విన కాలువలపై మట్టివేసి పూడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, నాయకులు పి.వి.రమణ, నాగభూషణం, భాస్కర్, ఎం.వి.రమణ పాల్గొన్నారు.

## సిటిఎం జాతరలో అమ్మవారు ఊరేగింపు

ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్

మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

శ్రీ నలవీర గంగాభవాని జాతర సందర్భంగా సోమవారం అమ్మవారిని ఘనంగా ఊరేగింపు చేశారు. సిటిఎం సర్పంచ్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఆనందపార్థసారధి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం నుంచి అమ్మవారి జాతర ప్రారంభమైంది. సోమవారం 26న రాత్రి తిరుణాల, మంగళవారం పగలు తిరుణాల సందర్భంగా అమ్మవారిని ఊరగింపు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలోనే తొలి జాతరగా నిర్వహించే సిటిఎం గంగ జాతర వైభవంగా జరగనున్నది. జాతర సందర్భంగా ఈనెల 28నుంచి మార్చి3 వరకు సిటిఎంలో ఎద్దుల పరుష జరగనున్నది. జాతరలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ శేఖర్, భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సోమవారం జరిగిన పూజా కార్యక్రమంలోఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, మాజీ సర్పంచ్ పారపట్ల సురేంద్రరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ పొగాకు వీరప్రతాప్, వెలుగు చంద్రాలు,పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు నూతన డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన మురళీధరణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన దూదేకుల సంఘం నాయకులు

## ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



దువ్వూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

మండలంలోని అన్నపుసాత్రపుపల్లె గ్రామంలో రూ.6.50లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించారు. ప్రతి గ్రామంలో శుద్ధి చేసిన జలాలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శుద్ధి జలాల ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వేసవిలో మంచి నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులనకు ఆదేశించారు. నీరు లేకపోతే వెంటనే కొత్తగా బోర్లు వేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, చింతకుంట సుబ్బారెడ్డి, ఎంపీడీవో సుగుణశ్రీ, ఏవో శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదవాలి

దువ్వూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఎమ్మెల్సీ రామచంద్రయ్య తెలిపారు. మండలంలోని షిర్డీసాయి పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టాలు మాట్లాడుతూ పదో తరగతి మలుపు వంటిదని మంచి మార్కులతో విద్యార్థులు రాణించాలన్నారు. పట్టుదల, కృషి ఉంటే విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధిస్తారన్నారు. అధ్యాపక బృందం ఇచ్చే సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్, మేధా విద్యాసంస్థల అధినేత నరసింహులు, ప్రధానోపాధ్యాయులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు ఆదేశాలే మాకు శిరోధార్యం

– పర్వీన్ తాజ్

బి.కొత్తకోట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆయన తీసుకునే నిర్ణయమే మాకు శిరోధార్యమని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ తెలిపారు. సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ, జనసేన పొత్తుతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు పలు రకాల అభిప్రాయాల సర్వేల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎన్నికలలో టికెట్ కోసం ఎంతో మంది ఆ సేవలు పార్టీలో పని చేసేవారు. ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఉన్న వారు, కొత్త వారు ప్రయత్నాలు చేసినప్పటికీ టికెట్ ఇస్తే గెలవగలరు అనే ఒక్కరికే టికెట్ లభిస్తుంది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపా ఎంతో మంది పలు రకాల రాజకీయ పదవులు కల్పించి గుర్తింపు ఇచ్చింది. చంద్రబాబు ఖరారు చేసిన తంబళ్లపల్లె తెదేపా అభ్యర్థి చంద్రారెడ్డిని గెలిపించుకోవాలని ఇందుకు తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని కోరారు. ఆమె వెంట షఫీవుల్లా, శత్రుఘ్న, శ్రీనివాసులు, పద్మనాభ తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం

రామాపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



ఈనెల 2 నుంచి రామాపురం మండలం రాచపల్లె గ్రామం నాయునివారిపల్లె నుంచి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీ వెంకటరమణలు తెలిపారు. మండలంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 29 నుంచి రాశిపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం గురువారం 10 గంటలకు నాయునివారిపల్లెలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రచార ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, వైసీపీ నాయకులు వెంకట సుబ్బారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సత్య యాదవ్, ఉప సర్పంచ్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరూ కలిసి కష్టపడి పనిచేద్దాం.. పార్టీని గెలిపిద్దాం

పీలేరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః



మండలంలోని ఎర్రగుంటపల్లె, రేగల్లు, దొడ్డిపల్లె, బాలంవారిపల్లె, కాకులారంపల్లె పంచాయతీలలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డిలు కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మనందరం కలిసి సమిష్టిగా కష్టపడి పనిచేద్దాం.. పార్టీని గెలిపిద్దామన్నారు. ఎన్నికలు 50 రోజుల్లో ఉన్నాయని అభివద్ది పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి ఎంపి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించి జగనన్న రాష్ట్రానిని రెండవసారి సీఎంను చేయాలన్నారు. జగనన్న సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు గ్రామ వలంటీరీ, సచివాలయ వ్యవస్థను కూడా పూర్తిగా రద్దుఅయిపోతాయన్నారు. కావున మనందరం కలిసి పార్టీ గెలుపుకోసం కషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ ఏటి.రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచి చంద్రారెడ్డి, నరేంద్రరెడ్డి, భాను ప్రకాష్‌రెడ్డి తదితరులు వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

కురబలకోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



వర్గ విబేధాలను విస్మరించి టిడిపి విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి దాసరపల్లె జయచంద్రారెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం మండలంలోని అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎంతో నమ్మకంతో తనను టిడిపి అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. ఆయన నమ్మకాన్ని కార్యకర్తలు అందరూ ఒమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పనిచేసి అత్యధిక మెజార్టీతో టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. టిడిపి పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ మాట్లాడుతూ అందరూ కలసికట్టుగా పనిచేసి వైసిపిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, ఆంజినేయరెడ్డి, దాదంవారిపల్లె సర్పంచ్ విఆర్.వెంకటరమణారెడ్డి, వెంకటశివ, సదాశివ, బొగ్గుభాస్కర్, వెంకటరమణారెడ్డి, అధికసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతులకు ముగిసిన శవపరీక్షలు

దహనక్రియలకు ఆర్థికసాయం చేసిన నిస్సార్‌అహ్మద్ : రోదనలతో అట్టుడికిన జిల్లా ఏరియా ఆసుపత్రి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :4





మదనపల్లె మండల బార్లపల్లె వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 5 మృతదేహాలకు సోమవారం శవపరీక్షలు పూర్తిచేసి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 5 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సుంకర విక్రమ్ (38), శ్రీనాథ్ (25), తిలక్ (19), రైతులు చంద్రప్ప (50), సుబ్రమణ్యం అచారి అలియాస్ కాళిదాసు (55)లు మృతి చెందగా, చరణ్‌కుమార్ (25), హరీష్ (33), మహేష్ (31) తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణంకు చెందిన లేట్ చలపతి, రాగలత దంపతుల కుమారుడు సుంకర విక్రమ్ అమెరికాలో వ్యాపారం చేస్తున్నాడు. ఇతను 8 నెలల క్రితం మదనపల్లెకు విచ్చేశాడు. అప్పటి నుంచి మదనపల్లెలోనే వున్నాడు. ఇక్కడ తిరిగేందుకు 6 నెలల క్రితం స్కార్పియో వాహనంను కొనుగోలు చేశాడు. అమ్మచెరువుమిట్టకు చెందిన ఆటోడ్రైవర్ మల్లికార్జున, భాగ్యమ్మ దంపతుల కుమారుడు తిలక్ పట్టణంలోని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటిసంవత్సరం చదువుతున్నాడు. తట్టివారిపల్లెకు చెందిన చిన్నరెడ్డెప్ప, పద్మమ్మ దంపతుల కుమారుడు శ్రీనాథ్ (25) ఆర్మీలో చేరటం కోసం శిక్షణ తీసుకుంటున్నాడు. వీరు ముగ్గురు, రామారావుకాలనీకి చెందిన చరణ్‌కుమార్, హరీష్, మహేష్‌లు మంచి స్నేహితులుగా వున్నారు. ఈ ఆరు మంది ఆదివారం సాయంత్రం స్కార్పియో వాహనంలో మద్యం సేవించటం కోసం కర్ణాటక రాష్ట్రంలోకి వెళ్లారు. రాత్రి తిరిగి మదనపల్లెకు వస్తుండగా ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న కారును స్వల్పంగా ఢీకొన్నారు. ఆ సమయంలో కారు సైడ్ మిర్రర్ దెబ్బతింది. దీంతో ఆ కారు వారినుంచి తప్పించుకోవటానికి స్కార్పియోను అతివేగంగా నడుపుకుంటూ ఆంధ్ర సరిహద్దులోకి వచ్చేశారు. ఆదే వేగంతో వస్తూ బార్లపల్లి సమీపంలో ఎదురుగా నడుచుకుంటూ వస్తున్న రైతులు సుబ్రమణ్యం అచారి, చంద్రప్పలను ఢీకొని ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో రైతులతో పాటు కారులో వున్న ముగ్గురు మృతి చెందారు. లారీని ఢీకొనే సమయంలో స్కార్పియో అతివేగంగా వస్తుండటంతో స్కార్పియో గాల్లోకి లేచి టాప్ ఎగిరిపడిపోయింది. వాహనం నడుపుతున్న విక్రమ్ తలతెగిపోవటం జరిగింది. వాహనంలో వున్న తిలక్, శ్రీనాథ్‌లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిఐ ఎన్.శేఖర్ హుటాహుటిన సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను జిల్లా ఆస్పత్రికి తరలించి శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

**సంఘటాన స్థలంను పరిశీలించిన జిల్లా ఎస్పీ...** రోడ్డు ప్రమాదంలో 5 మంది మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ క్రిష్ణారావు ఆదివారం రాత్రి సంఘటనా స్థలంను పరిశీలించారు. రోడ్డు ప్రమాదంకు గల కారణాలను డిఎస్పీ, సిఐల ద్వారా తెలుసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం, అతివేగంగా వాహనాలు నడపటం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిఎస్పీ, సిఐలను ఆదేశించారు.

**మృతుల కుటుంబసభ్యులకు ఆర్థికసాయం చేసిన నిస్సార్‌అహ్మద్...** రోడ్డుప్రమాదంలో మృతి చెందిన 5 మంది కుటుంబసభ్యులను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పరామర్శించారు. ప్రమాద సంఘటనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబసభ్యులను ఆదుకునేలా చేస్తామన్నారు. అలాగే మృతదేహాలకు అంత్యక్రియలు కోసం ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషా, జనసేన నాయకులు రాందాస్‌చౌదరి, వైసిపి నాయకులు జింకా వెంకటాచలపతి తదితరులు ఆస్పత్రి వద్దకు చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# చర్చీ నిర్మాణానికి రూ.20లక్షలు

దువ్వూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో నూతన చర్చీ నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరైందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో నూతన చర్చీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప ఎంపీ అవినాష్‌రెడ్డి కృషితో జిల్లా ఖనిజాభివృద్ధిశాఖ నిధుల ద్వారా రూ.20లక్షలు కేటాయించారని దీంతో చర్చీ నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రార్థనా మందిరాలకు, ఆలయాలకు నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఈ చర్చీ నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని వివరిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ జయచంద్రారెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన బోధనకు స్విస్ట్ చాట్

– అవగాహన సదస్సులోప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి



సంబేపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్లాట్‌ఫాంపై నడిచే స్విస్ట్ చాట్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం పాఠశాలలో స్విస్ట్ చాట్ యాప్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో యాప్‌ను ఏ విధంగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఉపయోగించే విధానం, ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 కుటుంబాలు టీడీపీలో చేరిక

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



కొండూరు గ్రామ పంచాయతీలో సోమవారం వైసీపీ నుంచి టీడీపీలోకి 25 కుటుంబాలు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో చేరారు. మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.బాబూ స్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపుతోనే రాష్ట్ర భవిష్యత్తు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, కిశోర్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర కారాగారంలో శిక్షణ కార్యక్రమం

కడప లీగల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

కడప కేంద్ర కారాగారంలో మహిళలు మరియు పురుషుల ఖైదీలలో సత్ప్రవర్తన కలిగిన వారిని నూతన పారా లీగల్ వాలంటీర్లుగా ఎన్నుకొని వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులు మరియు స్త్రీల కారాగారంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు పని చేస్తూ ఉంటాయి. ఈ క్లినిక్‌లలో పారా లీగల్ వాలంటీర్లు విధులు నిర్వహిస్తూ తోటి ఖైదీల సమస్యలు తెలుసుకుంటూ వారు ఏవైనా అర్జీలు సమర్పిస్తే వాటిని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు ఇవ్వడం జరుగుతుంది. వాటిని గౌరవ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కేంద్ర కారాగారంలో ఉన్న లీగల్ ఎయిడ్స్ క్లినిక్‌ను విజిత్ చేయడం జరిగింది. కేంద్ర కారాగారంలో ఉన్న బీరువాల తయారీ ఫ్యాక్టరీని, బేకరిని పరిశీలించారు. కార్యక్రమంలో జైలు అధికారులు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# సచివాలయాలే ప్రజలకు దేవాలయాలు

వీరబల్లి,పిబ్రవరి26,ప్రభాత వార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు దేవాలయాలుగా వెలిశాయని మండల ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథరెడ్డి తెలిపారు. సోమవారం తన నివాసంలో స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలు తమ సమస్యలను తీర్చుకొనుటకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడేవారు. అధికారుల కోసం గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి ఉండేది. నేడు జగనన్న తీసుకువచ్చిన సచివాలయల వ్యవస్థ ద్వారా తమ గ్రామంలోనే తమ సమస్యలను పరిష్కరించుటకు ప్రజలకు దోహద పడుతున్నాయని తెలిపారు. అధికారుల కోసం నాయకుల ఇండ్ల చుట్టూ ప్రజలు తిరగాల్సి న పని లేకుండా తమ అవసరాలను తమ గ్రామంలోనే తీర్చుకుంటున్నారన్నారు. అంతే గాక కుల మత పార్టీ బేధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఇంటిదగ్గరికే చేరుతున్నాయన్నారు. ఎంతో మంది నిరుద్యోగులకు సచివాలయ వ్యవస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. జరగబోయో ఎన్నికలలో ప్రజలందరూ కలిసి జగన్‌మోహన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తాపత్రయపడుతున్నారని తెలిపారు. అనంతరం విఆర్‌డియస్ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు ఎన్ని కుతంత్రాలు చేసినా,ఎన్ని కుయుక్తులు పన్నినా తిరిగి జగన్‌మోహన్ రెడ్డి నే ప్రజలు ముఖ్యమంత్రిని చేస్తారని ఇది తథ్యమని బలంగా చెప్పారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన మేలు ప్రజలు మరువలేరన్నారు. ఈ కార్యక్రమమంలో వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించాలి

– జిల్లా ఎస్పీ కృష్ణారావు



రాయచోటి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లాలో ప్రతి సోమవారం జరిగే పోలీసు అధికారులు సత్వరం స్పందించాలని ఎస్పీ కృష్ణారావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లాలోని నలు మూలల నుంచి 40 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదులను ఒక్కొక్కరితో వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్‌లో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# విభిన్న సంస్కృతులను ఏకం చేసేది రైల్వేనే

మదనపల్లె ఆర్డీఓ హరిప్రసాద్



మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

దేశంలోనే విభిన్న సం స్కృతుల ప్రజలను ఏకం చే సేది ఇండియన్ రైల్వేనే అని మదనపల్లె ఆర్డీఓ హరిప్ర సాద్ తెలిపారు. సోమవారం మదనపల్లె రూరల్ మండ లంలోని సిటిఎం రైల్వేస్టేషన్ లో అమృత్‌భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువ ల్ విదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఆర్డీఓ హరిప్రసాద్ మాట్లాడుతూ 1886లో దేశంలో రైలు రవాణా ప్రారంభించిందని దేశంలో విభిన్న సంస్కృతులు, బాషలు ఉపయోగించే ప్రజలు ఉన్నారన్నారు. ఈ రైల్వే రవాణా వలన అందరూ కలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. దశబ్దాలుగా ప్రజాసరుకుల రవాణాలో రైల్వేసేవలు అమోఘమన్నారు. ప్రయాణీకుల చార్జీలు కూడా అతి తక్కువగా ఉంటాయన్నారు. వృద్దులకు, క్యాన్సర్ రోగులకు రాయితీ చార్జీలు అమలు చేస్తొందన్నారుర. పదేళ్ళ కిందటతో పోలిస్తే ఏ రైల్వే స్టేషన్‌ను చూసినా శుభ్రత, పరిశుభ్రతకు మారుపేరుగా రైల్వేస్టేషన్లు ఉన్నాయన్నారు. అమృత్‌భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా 554రైల్వేస్టేషన్లు పునరావృత్తం చేసేందుకు భారత్ ప్రభుత్వం రూ.41వేల కోట్లు ఖర్చు చేస్తొందన్నారు. ఇందులోభాగంగానే సిటిఎం రైల్వేస్టేషన్ ఎంపిక కావడం ప్రజల అదృష్టంగా బావించవచ్చునన్నారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు ఈశ్వరమ్మ అక్కులప్ప, ఆనంద పార్థసారధి, జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్, బిజెపి ఎల్లంపల్లి ప్రశాంత్, స్టేషన్ మాస్టర్లు కరుణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలతోటల్లో రైతులు బిజి

రామసముద్రం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

సన్న జాజి మల్లెలు పూసే సీజన్ వచ్చేసింది. రైతులు తోట పనులలో బిజి అయ్యారు. ఇప్పటికే పూలు ప్రారంభమయ్యాయి. పూల సీజన్ మొదలు అయిందంటే కూలీలకు దాదాపు ఎనిమిది నెలలు ఉపాది లభించినట్లే. రామసముద్రం పరిసరాలలో సన్నమల్లెలసాగును, గుండెమల్లెలు, బంతిపూలు విస్తారంగా పండిస్తారు. సన్నమల్లెల సీజన్ ఫిబ్రవరి నెల ఆఖరు నుంచి అక్టోబరు, నవంబరు నెలలు వరకు పూల సీజన్ సాగుతుంది. దీంతో కూలీలకు ఎనిమిది నెలల పాటు ఉపాది లభిస్తుంది. రామసముద్రం మండలంలోని పరిసర ప్రాంతాలలోనే కాక తిరుమలరెడ్డిపల్లె, చెంబకూరు, మదనపల్లెనుంచి రామసముద్రం రోడ్డు వంటి ప్రాంతాల్లో కూడా పూల సాగును విస్తారంగా పండిస్తారు. జిల్లాలోనే పూలసాగులో కుప్పంకు ప్రాదాన్యత సంతరించుకొంది. తరువాత స్థానం రామసముద్రం, చెంబకూరు మండలంలో పూల తోటలపై రైతులు ఎక్కువ మక్కువ చూపుతారు. సన్నమల్లెల తోటలతో పాటు కనకాంబరం, బంతి పూలు, చామంతి, కాగడాలు, రోజాలు, లిల్లీతోటలను పండిస్తారు.వీటిని మదనపల్లి, బెంగుళూరు, కడప, ప్రొద్దుటూరు, మద్రాసు, నెల్లూరు, కావలి, విజయవాడ, హైదరాబాదు, రాజమండ్రి తదితర పెద్దపెద్ద పట్టణాలకు ఎగుమతి చేస్తారు.

# మైనార్టిల సంక్షేమానికి ఎంపీ కృషి అభినందనీయం

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ః



మైనార్టిల సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని, ఎంపీ పర్యటనలు అన్నివిధాలా విజయవంతానికి కృషిచేసిన మైనార్టి సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల్పుల సమీపాన ఏర్పాటు చేసిన మదరసా అభివృద్ధి దివంగత నేత వైఎస్ ఆర్ హయాంలో అడుగులు పడగా నాటి నుండి నేటి వరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు నోచుకుని నేడు ప్రారంభోత్సవాలు నిర్వహించుకోవడం మంచి శుభ పరిణామం అన్నారు. పులివెందుల పట్టణ పరిధిలో కూడా పలు మసీదుల నిర్మాణానికి చర్యలు చేపట్టి వాటిని పూర్తి చేయడం జరిగిందని, మైనార్టిల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న చర్యల పట్ల మైనార్టి నాయకులు మరింత ఆకర్షితులై వైకాపా ప్రభుత్వ విజయానికి సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# నేత్రపర్వంగా.. శ్రీవారి పుష్పయాగం



పులివెందుల టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ః

పులివెందులలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీవారికి నిర్వహించిన పుష్పయాగం నేత్రపర్వంగా సాగింది. పట్టణానికి చెందిన మేడా సునంద, ప్రసాద్ దంపతులు ఉభయదారులుగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని జరిపించారు. మల్లెలు, గులాబీలు, చామంతులు, కనకాంబరాలు, పలు రకాల పుష్పాలతో ఆలయ అర్చకులు వరదాచార్యులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను పుష్పాలతో అభిషేకించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

# రైల్వేస్టేషన్లకు అమృతకాలం



ముద్దనూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:

అమృత్ భారత టేషన్ పథకం కింద పలు రైల్వేస్టేషన్ లో రూపురేఖలు మారుతున్నాయని రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సుల్తాన్ బాషా తెలిపారు. సోమవారం ముద్దనూరు మండలం కమ్మవారిపల్లె గ్రామ సమీపంలోని లెవల్ క్రాసింగ్ గేట్ 147వ స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జిని భారతదేశం పథకంలో భాగంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముద్దనూరు రైల్వే స్టేషన్ మెనేజర్ భాస్కర్,బిజెపి జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి పాల్గొన్నారు.

# ప్రత్యేక శ్రద్దతో ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి - జెసి

రాయచోటి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :



ప్రత్యేక శ్రద్దతో ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలునందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెసి, డిఆర్ఓ సత్యనారాయణలు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఫిర్యాదుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు, క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్, ఎసస్ఎల్ఏ, రీ ఓపెనింగ్ లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. స్పందన ద్వారా ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులు... పీలేరు మండలం తలుపుల గ్రామ మజరా చల్లావారిపల్లెకు చెందిన ఎ. యర్రంరెడ్డి డ్రిప్పు పరికరాల కోసం ప్రభుత్వ పద్దుకు డబ్బులు చల్లించినా మంజూరు కాలేదని, తనకు రావాల్సి న పైపులు తక్కువ ఇచ్చారు, విచారణ చేసి తనకు రావాల్సి న పైపులు వెంటనే ఇప్పించాలని. అలాగే పిటిఎం మండలం కమ్మచెరువుకు చెందిన ఎస్ఎల్ సురేశ్వర్ తనకు సదరం పర్టిఫికెట్ జారీ చేయచాలని, మదనపల్లె మండలం దేవళంపల్లికు చెందిన ఎం. రెడ్డెప్ప వారసత్వంగా వచ్చిన భూమి విచారణ చేసి ఆన్‌లైన్ చేయించాల్సిందిగా కోరుతూ జాయింట్ కలెక్టర్ కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ సారాతో ప్రజల ప్రాణాలను తోడేస్తున్న జగన్‌రెడ్డి

– పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు



రాయచోటి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :

రాష్ట్రంలో వైపిపి ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినడం, మరణాలు సంభవించడం, ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీఫ్ లిక్కర్ కొత్త బ్రాండ్‌లతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు ఆరోపించారు. రాయచోటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలైయ్యారని, ఇందులో 30వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో 4 లక్షల బెల్ట్ షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తపు మాంసాలతో జగన్‌రెడ్డి వ్యాపారం చేస్తున్నారన్నారు. మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారన్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. మద్యం రేట్లను మూడు రెట్లు పెంచి 52 నెలల తన పరిపాలనలో సుమారు రెండు లక్షల కోట్లు నాసిరకం మద్యం అమ్మి వాటి ద్వారా లక్షల కోట్లు ఆదాయాన్ని పోగు చేసుకున్నాడన్నారు. అంతే కాకుండా ఇప్పటికే వైసిపి ప్రభుత్వం 15 సంవత్సరాల పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి 4లక్షల కోట్లు అప్పు తెచ్చిందన్నారు. నాసిరకం మద్యంతో పాటు గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అవుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సుండుపల్లె మండల పార్టీ అధ్యక్షులు కళ్లె రెడ్డప్ప, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రాజు, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దప్పేపల్లి చంద్రమౌళి, గ్రామ కమిటి అధ్యక్షులు చెన్నంశెట్టి సుబ్రమణ్యం, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి నేతి రమేష్, సుండుపల్లి మండల టిడిపి రమణ పాల్గొన్నారు.

# గడపగడప కార్యక్రమంలో వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:



మండలంలోని సురభి గ్రామం వరికుంట పల్లె పరిధిలో సోమవారం వైయస్సార్సీపి మండల ఇంచార్జ్ వైయస్ కొండారెడ్డి గడప గడప కార్యక్రమం నిర్వహించారు ఈ గ్రామాలలో ఇంటింటికి ఆయన వెళ్లి కుటుంబానికి జగనన్న పథకాలను వివరంచారు ఆశ్ర అమ్మఒడి 58 సంవత్సరాల వారికి 18000 పించి న అందరికీ అందుతున్నాయా మరిన్ని పథకాల గురించి ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి జగనన్న పథకాలను వివరించారు అనంతరం ప్రతి కుటుంబం జగనన్నకు రుణపడి ఉండాలని ఆయన లబ్ధిదారులకు వైయస్ కొండారెడ్డి వివరించారు మండలంలో జగనన్న పథకాలు అందిన వారు ఆశీర్వదిస్తే మండలంలో వైఎస్ఆర్ సీపీరి మరింత మెజార్టీ తెప్పించే అవకాశం ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వైయస్సార్సీపి నాయకులు, సింగల్ విండో అ ధ్యక్షుడు సురేష్ కుమార్ రెడ్డి,జడ్పిటీసీ శివా రెడ్డి,ఎమ్‌పిసి బాలకృష్ణ మాదవి, మధు సూదన్‌రెడ్డి రామాంజుల రెడ్డి,శ్రీనివాసులు,గుణశేఖర్, కార్యకర్తలు లబ్ధిదా రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బద్వేలులో చర్మకారుల అభివృద్ధికి కృషిచేస్తా

రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ రాజశేఖర్



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

బద్వేలు పట్టణంలో నిరుద్యోగ యువతకు లెదర్ ట్రెనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి చర్మకారుల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ అన్నారు. సోమవారం బద్వేలు పర్యటనకు విచ్చేసిన వారికి పలువురు చర్మకారులు, నాయకులు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు భారీ స్థాయిలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. మొదటగా అందరితో కలిసి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం ఎన్‌జీవో హోంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని మాదిగ నిరుద్యోగ యువతకోసం స్కిల్ డెవలప్‌సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నామని, ఇందులో భాగంగా వారికి ప్రత్యేక లెదర్ ట్రెనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మొదటి విడతగా 100 మంది నుంచి 150 మందికి శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. చర్మకార్మికుల కోసం సర్వేనెంబర్ 1580/బి య.3.64ట్లు చుటు ప్రహరీగోడ ఏర్పాటు చేసేలా కృషిచేస్తామన్నారు. వైసీపీ హయాంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావున చర్మకారుల నిరుద్యోగ యువతకు లెదర్ ట్రెనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషిచేస్తామని అనంతరం పలువురు చర్మకార్మికుల స్వయం ఉపాధికోసం బ్యాంకు రుణాలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి, క్రిష్ణమూర్తి, వైసీపీ నాయకులు గొడుగునూరు ప్రతాప్, ఓబయ్య, పిచ్చయ్య, సుధాకర్, బాలయ్య, పుల్లయ్య, ఆర్. ఓబయ్య, శ్రీను, ఎస్సీసెల్ నాయకులు మల్లికార్జున, జయరాజ్, దేవదాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తా

హోమియోపతి వైద్యురాలు డాక్టర్ నాగశివాణి

బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



బద్వేలు పట్టణంలో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తానని హోమియోపతి వైద్యాధికారిణి డాక్టర్ బి. నాగశివాణి తెలిపారు. సోమవారం వాసవి గార్మెంట్స్ పైన నూతనంగా ప్రారంభోత్సవం అయిన వాసవి హోమియోకేర్ హాస్పిటల్ డాక్టర్ బెస్తవేముల నాగశివాణి పలువురు ప్రజలకు ఉచితంగా వివిధ రకాలకు పరీక్షలు చేపట్టి వారికి అవసరమైన మందులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ నాగశివాణి మాట్లాడుతూ ఇప్పటి వరకు చాలామంది ఇంగ్లీషు మందులనే వాడుతున్నారని, వాటివలన తాత్కాలిక ఉపశమనం ఉన్నా రాబోయే రోజులలో దీర్ఘకాలక సమస్యలు ఏర్పడతాయన్నారు. అలాగే హోమియోపతి వైద్యం ఈనాటిది కాదని మన పెద్దలనుంచి వస్తున్న వైద్యమని, ఈ వైద్యం ద్వారా లేటుగా ఉపశమనం పొందిన ఎలాంటి ఇతర అనారోగ్యాలు దరిచేరవన్నారు. దీని గురించి మన ముందుతరాల వారికి బాగా తెలుసునన్నారు. మరళా అలాంటి వైద్యం తన ద్వారా అందిస్తూ ప్రజలకు సేవ చేయడం తన భాగ్యంగా భావిస్తున్నానన్నారు. రాబోయే రోజులలో ఈ వైద్యం గురించి ముందు తరాల వారికి తెలియజేసి తన తల్లిదండ్రులు తనను చదివించిన చదువుకు సార్థకత చేకూరుస్తానన్నారు. ఇందులో భాగంగా తాను మరి కొంతకాలం ఇలాగే హోమియోపతి మందులను అందజేస్తానని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ నాగశివాణిని సోమవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ, సంజీవని హాస్పిటల్ కోట సుమన్, వైవీయూ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, డాక్టర్ వీరనారాయణ, డాక్టర్ పవిత్ర,డాక్టర్ వైవి.సరస్వతి, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, దొంతంశెట్టి కిశోర్ కుమార్, అవోపా అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, తులసి వెంకట శివనారాయణ, వల్లంకొండు వీర, పసుపుల రవిశంకర్, కె.శివ, గుబ్బారామక్రిష్ణ, ఎం.సత్యం,ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖులు డాక్టర నాగశివాణిని అభినందిస్తూ పట్టణంలోని పలువురికి వైద్యసేవలందించాలని కోరారు. బెస్తవేముల సుబ్బారావు, నాగశిరీష, పలువురు పాల్గొని నాగశివాణిని అబినందిస్తూ సత్కరించారు.

# పోలీసు స్టేషన్‌కు చేరిన ఇంటర్ పత్రాలు

రామాపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



మార్చి 1 నుంచి 18 వరకు జరిగే ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన పత్రాలను పార్ట్-2 సెట్ ప్రశ్నా పత్రాలను సోమవారం రామాపురం పోలీసు స్టేషన్‌లో భద్రపరిచినట్లు ఆర్ఓ రఘురామయ్య, చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్ ఎస్.కె.ఎండీ అప్రోచ్ బేగం, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ మాట్లాడుతూ మంగళవారం పార్ట్ వన్, పార్ట్ 2 వస్తాయని తెలిపారు. వచ్చిన అన్ని పత్రాలను పీఎస్‌లో భద్రపరిచినట్లు పేర్కొన్నారు.

# మృతిచెందిన టీడీపీ కార్యకర్తకు నివాళులు అర్పించిన రాంప్రసాద్‌రెడ్డి

– దహన సంస్కారాలకు రూ.50 వేలు ఆర్థికసాయం



గాలివీడు, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త):

అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కోటకొండ వెంకటరమణ మృతదేహానికి రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నివాళులు అర్పించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని చిలకలూరిపేటలో మృతుని నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతునికి ఏడుగురు సంతానం కావడంతో వారిని చదివించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతేకాక దహన సంస్కారాలకు గాను తక్షణ సహాయంగా రూ.50 వేలు నగదును మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి కొరత లేకుండా చూసుకోవాలి



రాయచోటి, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :

వేసవి కాలంలో నీటి కొరత లేకుండా చూసుకోవాలని, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈఆర్ఓలు, ఎఇఆర్ఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సాధారణ ఎన్నికలు 2024, హౌసింగ్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, వాటర్ ఆడిటింగ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఓటరు జాబితాకు సంబంధించిన ఫారం 6,7,8పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాపై మీడియాలో వస్తున్న కథనాలను పరిశీలించి వాటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ఆడిటింగ్ గురించి సమీక్షిస్తూ వేసవి కాలంలో నీటి లభ్యత పై సోషల్ ఆడిట్ ని వేదికను సమర్పించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణాలపై సమీక్షిస్తూ ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో స్టేజి కన్వర్షన్‌లలో ఏవైనా పెండింగ్ ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ ఎఇలు, ఇంజనీర్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేసి ఇళ్ల కట్టడాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ గురించి సమీక్షిస్తూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 70వేల కార్డులను వెంటనే పంపిణీ చేయాలని, ఈ వారంలో ఈ ప్రక్రియ పూర్తి అవ్వాలని, ఎంపిడిఓలతో సమన్వయం చేసుకొని వేగవంతం చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వార్త విలేకరులు కావలెను

వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

కడప జిల్లా
కడప కలెక్టరేట్, వల్లూరు, అట్లూరు.

అన్నమయ్య జిల్లా
పుల్లంపేట, సుండుపల్లి, వాయల్పాడు, పెనగలూరు.

సంప్రదించవలసిన చిరునామా:
వార్త ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289. 8919566086.
ఇంటర్వ్యూ తేది: 26-02-2024 (సోమవారం)